

విద్యుత్ ప్రమాదంలో లైన్మెన్‌కు గాయాలు

మిడ్జిల్ : వ్యవసాయ పొలం దగ్గర విద్యుత్ నియంత్రికలు మరమ్మతు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగలడంతో జితేందర్ అనే లైన్ మెన్ కు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని వేముల గ్రామ శివారులో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం వేముల గ్రామంలో లైన్మెన్ గా విధులు నిర్వహిస్తూ వ్యవసాయ పొలంలో విద్యుత్ నియంతికలు పనిచేయకపోవడంతో రైతులు లైన్మెన్ జితేందర్‌కు సమాచారం ఇవ్వడంతో ఉదయాన్నే వెళ్లి నియంత్రికలు సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగలడంతో కాళ్లు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి వెంటనే రైతులు 108 వాహనంలో పాలమూరు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి తీవ్రంగా ఉందని డాక్టర్ సూచించడంతో హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు



రాజాపూర్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరైన పూలమాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకా ంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, జడ్పీటీసీ మోహన్ నాయక్, స్థానిక , స్థానిక సర్పంచ్ బచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువ నేత దొండ్లపల్లి ఎంపీటీసీ అభిమాన్యురెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నర్సింలు, పార్టీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, కో ఆప్షన్ నెంబర్ అల్తాఫ్ స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అడవి బిడ్డల ఆగ్రహం

- ముష్టి గింజలు చీపుర్లు అమ్ముకునే వాళ్ళం
- యురేనియం పేరుతో పొట్టలు కొట్టకండి
- మా అడవి మీకు ఇస్తాం మీ మాన్యాలు మాకు ఇస్తారా ?
- మా బొందిలో ప్రాణం ఉన్నంత వరకు అడవిని వదలం
- చెంచుల ద్వారానే పర్యావరణానికి మేలు
- పర్యావరణ వేత్త డీజీ నర్సింగ్ రావు



ముష్టి గింజలు నల్ల జీడిగింజలు కుంకుడు కాయలు విప్ప పువ్వు చీపుర్లు తెచ్చి అమ్ముకొని పొట్ట నింపుకునేవాళ్లం. ఆకలి అయితే గడ్డలు తిని అయితే నీళ్లు తాగి బతుకుతున్నాం. మా గురించి ఏనాడు పట్టించుకోని మీరు యురేనియం పేరుతో బలవంతంగా అడవి నుంచి గెంటేసే ప్రయత్నం చేస్తున్నారు. సావనైనా చస్తాం కానీ ఇక్కడ నుంచి మాత్రం వెళ్లమని అడవి బిడ్డలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వందల సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలు ఇవ్వడానికి చేతకాదు. మైదాన ప్రాంతానికి వస్తే సాగు భూములు ఇస్తారట. రోగాలు వచ్చి తీసుకెళ్ల రాలిపోతుంటే పట్టనీ పాలకులకు లక్షలు ఇస్తామంటున్నారు. ఆకలితో చస్తున్న మిమ్ములను ఏనాడైనా బిక్షం అడిగామా.ఆకలైతే నడుముకు బట్ట కట్టుకొని అడవి అంత తిరిగాం. అడవి బిడ్డలుగా ఆకుల అలములు తింటున్న మమ్ములను ఈ అడవికి దూరం చేయకండి అంటూ చెంచులు ఏజెన్సీ గిరిజనులు వేడుకుంటున్నారు. శనివారం పర్యావరణ పరిరక్షణ బృందం నల్లమల అటవీ ప్రాంతంలోని బీకే ఉప్పునుంతల తిరుమలాపూర్ గ్రామాలను పరిశీలించింది. ఈ సందర్భంగా నవ తెలంగాణ అందిస్తున్న ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి / అచ్చంపేట రూరల్

మా ఆకలి ధూప తీర్చని వాళ్లకు ఇప్పుడు మేము గుర్తొచ్చాము. చెంచు జాతిని కాపాడడానికే నల్లమలను వదలాలంటున్నారు.పాలకులు చెప్పే మాటలు నమ్మబుద్ధి కావడం లేదని చెంచులు అంటున్నారు. మా తాత ముత్తాతల కాలం నుంచి ఇక్కడే ఉంటున్నాం. అడవి జంతువులతో సహవాసం చేస్తున్నాం. ఆకలైన ధూపైనా ఈ అడవి మాకు తీర్చింది.సర్కారులు వచ్చి మమ్మల్ని కాపాడింది ఏమీ లేదన్నారు. చెంచు లోకం. చెంచు దాసరి ఎల్లయ్యకు ముగ్గురు సంతానం. రెండు ఎకరాల భూమి ఉన్న పట్టా లేదు. అధికారుల చుట్టూ తిరిగి కాళ్ళు అరిగాయి. మొన్నటి వరకు ఉపాధి పనితో బతికాం. ఇప్పుడు అది కూడా బంద్ అయింది. పట్టా చేయాలని అడిగితే పట్టించుకోని పాలకులు ఇప్పుడు మా పొలంలో యురేనియం తవ్వాలని వస్తున్నారని తెలిపారు.





పొలంలోనే చావనైనా చస్తాం..అడివిని వదలం

దాసరి చిన్న లింగయ్యకు ఇద్దరు ఆడపిల్లలు. ఇక్కడ భూమి ఉన్న ప్రభుత్వం పట్టా ఇవ్వలేదు. వర్షాకాలం వస్తే ఇల్లు జల్లెడ తూట్లుగా మారుతుంది. రాత్రంతా జాగారం చేయాల్సిందే. ముఖ్యంగా ఇప్పటివరకు ప్రభుత్వం నుండి పైస సహకారం అందలేదు. ఇప్పుడు అధికారులు వచ్చి మీరు మైదాన ప్రాంతానికి వెళ్లాలని చెప్తున్నారు.

దాసరి చిన్న లింగయ్య

అడవి నుంచి పారదోలే హక్కు ఎవరికీ లేదు

మా యోగక్షేమాలు గుర్తించని వారికి మమ్ములను అడవి నుంచి పారదోలే హక్కు ఎవరికీ లేదు . ముస్లిం మైనార్టీ కి చెందిన కరీం కు నలుగురు కొడుకులు ఒక బిడ్డ ఉంది. సెంటు భూమి లేదు. ఇక్కడ బతుకుదెరువు లేక వలస పోయారు. మా అమ్మానాన్న చూపించిన ఊరిలోనే పడి చస్తాం.

ముస్లిం మైనార్టీ కి చెందిన కరీం

చెంచుల ద్వారానే పర్యావరణానికి మేలు

చెంచులు గిరిజనులు అడవిలో ఉండటం వలన పర్యావరణానికి మేలు జరుగుతుంది. ముఖ్యంగా భూమి మీద పశుపక్షాదులు జంతువులు కీటకాదులు అన్నిట్లో సమతుల్యతగా ఉంటేనే పర్యావరణానికి మేలు. యురేనియం పేరుతో చెంచులను బయటికి పంపిస్తే సమతుల్యత దెబ్బతింటుంది.మానవజాతికి ప్రమాదం కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన యురేనియంలో వెనకడుగు వేయకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.

డీజీ నర్సింగ్ రావు, పర్యావరణ వేత్త

రైతులను ఆదుకుంటాం: ఎమ్మెల్యే



నవతెలంగాణ-బాలానగర్

మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండల పరిధిలోని కుచ్చరకాల్ గ్రామంలో గురువారం కురిసిన భారీ వడగండ్ల వానకు 200 ఎకరాల వారి నష్టపోయిందన రైతులను ఆదుకుంటామని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. అధికారుల నుండి సమాచారం వచ్చిందని ఆదివారం పంటలను జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుచ్చరకల్ గ్రామంలో కురిసిన వర్షానికి పంట నష్టం కావడంతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గ్రామంలో పొలాల దగ్గరికి వెళ్లి రైతులను నష్టపరిహారం వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ఇల్లు కూలిపోయిన వారికి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధారాణి ఆనంద్ గౌడ్,డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, జడ్పీటీసీ మోహన్ నాయక్, రాజాపూర్ మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మండల సర్పంచ్ సంగం అధ్యక్షులు బచ్చిరెడ్డి, మండల కో ఆప్షన్ మెంబెర్ అల్ సీనియర్ నాయకులు, నరహరి, సత్తయ్య పార్టీ మండల యూత్ వింగ్ అధ్యక్షులు వెంకటేష్, విజయ్, ఏఎంసి డైరెక్టర్ బోయ శ్రీశైలం, వార్డు మెంబర్లు రాములు, శివలింగం,బోయ రాజు, రాజు గౌడ్, మల్లేష్, పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి,మనోహర్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,మాధవరెడ్డి, వేణు గౌడ్,. కృష్ణయ్య, పాండయ్య, శ్రీనివాస్, నరసయ్య, అశోక్ గౌడ్, శ్రీహరి గౌడ్,. యాదయ్య, భాస్కర్ గౌడ్, వెంకటయ్య, అంజనేయులు, పార్టీ గ్రామ అధ్యక్షులు నాగేశ్వర్, వెంకటేష్,. చెన్నయ్య,శేఖర్,పార్టీగ్రామ యూత్ వింగ్ ఉపాధ్యక్షులు శ్రీహరి, సుదర్శన్, శేఖర్, అభిజ్ఞాన్ గౌడ్, నాయకులు, పాల్గొన్నారు .

సీపీఎస్ ఉద్యోగుల వందల కోట్ల డబ్బులకు లెక్కలు చెప్పాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగుల జీతాల నుంచి కటింగ్ అవుతున్న వందల కోట్ల రూపాయల డబ్బులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలు చెప్పాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి ప్రశ్నించారు. ఆదివారం పెన్షన్ కాన్స్టిట్యూషనల్ ర్యాలీకి భారీగా హాజరైన సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్అండ్‌బిగెస్ట్ హౌస్ నుంచి సీపీఎస్ ఉద్యోగుల పెన్షన్ కాన్స్టిట్యూషనల్ ర్యాలీ భారీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగుల వందల కోట్ల రూపాయలు ఎక్కడికి వెళ్లినాయో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదగ్గర లెక్కలు లేవన్నారు. అదేవిధంగా రిటైర్డ్ అయిన తర్వాత సిపిఎస్ ఉద్యోగులకు హెల్త్ కార్డులు పనిచేయవని కావున సిపిఎస్ ఉద్యోగుల బేసిక్ నుండి ఒక్క శాతం ను కట్ చేయవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా గ్రాటిటి మరియు ఫ్యామిలీ పెన్షన్ సాధించామని త్వరలోనే సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను మన రాష్ట్రంలో పునరుద్ధరించాలని కొరారు. ప్రధాన కార్యదర్శి కేఎం చంద్రకాంత్ మాట్లాడుతూ లోబహిష్టమైన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక ఉద్యోగి 30 నుంచి 40 సంవత్సరాలు తన శక్తి యుక్తులను ధారపోసి ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతి పథకాన్ని ప్రజల వద్దకు తీసుకువెళ్లి విజయవంతం చేయుటలో క్రియాశీల పాత్ర పోషిస్తున్న ఉద్యోగులకు వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత లేకపోవడం చాలా బాధాకరమని అన్నాడు. కార్యక్రమంలో మున్ని, విజయకుమార్, గోవర్ధన చారి, వెంకటయ్య గౌడ్, రాఘవేంద్రరెడ్డి, ఆంజనేయులు, రాఘవేంద్ర, శ్రీధర్, కొండలరావు, నరేష్, సుధీర్, వెంకటేష్, రాజేష్, మల్లేష్, పాండు గౌడ్, ఖాదర్, కుర్మయ్య, శ్వేత శ్రీ, రాధిక, గౌరమ్మ, నర్మదా, గీత సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భారాలు మోపే బీజేపీని సాగనంపండి: సీపీఐ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజలపై భారాలు మోపే భారతీయ జనతా పార్టీని ఇంటికి పంపిద్దామని సీపీఐ జిల్లా సహకార దర్శి రామ్మోహన్ అన్నారు. ఆదివారం వెంకటాపురం చేరిన ఇంటింటా సీపీఐ ప్రజా పోరు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలపై అడ్డు అదుపు లేకుండా భారాలు మోపే భాజపాను అధికారం దించాలని తెలిపారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద సామాన్య మధ్యతరగతి ప్రజలు పెరుగుతున్న ధరలతో జీవించలేని దుస్థితి నెలకొన్నదని మండిపడ్డారు. పెద్ద నోట్ల రద్దు చేసి నల్లధనం వెలికి తీసి ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు జమ చేస్తామని ఉదరగొట్టిన మోడీ నయా ఉదారవాద ఆర్థిక విధానాలతో కష్టాల కొలిమిలోకి నెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. దళిత బంధు అర్హులైన కుటుంబాలు అందరికీ వర్తింపజేయాలని, లేనిచో ఉధృత పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మహబూబ్ నగర్ నియోజకవర్గ కార్యదర్శి పి.సురేష్ ,సీపీఐ నాయకులు భాగ్యమ్మ, లక్ష్మి, అనంతమ్మ ,నారాయణమ్మ ,రాజు ఆనంద్, సురేష్, వెంకటేష్, కృష్ణయ్య శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి ఇసుక అందజేత



నవతెలంగాణ- రాజాపూర్

బాలానగర్ మండలంలోని తిరుమలగిరి గ్రామపంచాయతీలోని గోరిగడ్డ తండా, పెద్దబాయి తండా లో సద్గురు శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ ,మేరమ్మ భవాని నూతన గుడి నిర్మాణం కొరకు సేవా లాల్ సేన జాతీయ అధ్యక్షులు సభావాట్ శ్రీనివాస్ నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు నేణావత్ సంతోష్ నాయక్ 50 టన్నుల ఇసుక అందజేశారు. ప్రతి బంజారా తండాల్లో గుడి నిర్మించాలనుకున్న వారికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూఉంటాయని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ సూచించిన అడుగుజాడల్లో నడవాలని తెలిపారు.

హక్కుల సాధనకు ముస్లింలు ఉద్యమించాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



హక్కుల సాధన కోసం ముస్లింలు ఉద్యమిం చాలని తెలంగాణ ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. జిల్లా కేంద్రం లోని ఆర్ టీ ఫంక్షన్ హాల్ సోమవారం నిర్వహించిన ఆల్ మేవా జిల్లా కార్యవర్గ సమావేశంలో పారుఖ్ హుస్సేన్ పాల్గొని ప్రసంగించారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి. 9 సంవత్సరాలు పూర్తి అవుతు న్నప్పటికీ. రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు ముస్లింలకు ఇచ్చిన హామీలు ఏవి ఇంతవరకు అమలు పర్చలేదన్నారు.ముస్లిం ఆవాస ప్రాంతాల్లో. ఉర్దూ మీడియం అంగన్వాడి కేంద్రాలు ప్రారంభిస్తామని ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చి నేటికీ అమలు పరచలేదన్నారు.ముస్లింల పట్ల ఈ వివక్ష ఇంకా ఎంతకాలమని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎం.డి. ఇష్రత్ అలీ, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అయ్యూబ్.రాష్ట్ర ఉపా ధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ అబ్దుల్ వహీద్ షా, రాష్ట్ర కోషాధి కారి మొహమ్మద్ అబ్దుల్ రషీద్, జిల్లా నాయకులు మొహమ్మద్ ఆరీఫ్,మొహమ్మద్ హనీఫ్,సయ్యద్ జైనులఆబెద్దిన్,సిరజ్ ఖాన్,సులేమాన్ ,ఖమర్,మొహమ్మద్‌షరీఫ్,సయ్యద్‌ఖాజా నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు

రజకులకు కేసీఆర్ ప్రభుత్వం అండ

- సమాజానికి రజకులు చేసే సేవ పిల్లలకు చేస్తున్న సేవతో సమానం.
- మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ - మహబూబ్‌నగర్

రజకులకు కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలిచామని,సమాజానికి రజకులు చేసే సేవ... తల్లి తన పిల్లలకు చేస్తున్న సేవతో సమానమని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం న్యూటౌన్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రజక యువజన క్రాంతి సంఘం ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వాముల మీద మొట్టమొదట ఎదురుగు తిరిగి పోరాటం చేసిన ధీశాలి చాకలి ఐలమ్మ అని కొనియాడారు.సమైక్యరాష్ట్రంలో రజక సోదరుల కోసం దోబీ ఘాట్లు అప్పటి ప్రభుత్వాలు చెప్పుకునేవని, తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ధోబిఘాట్లకు బదులుగా పెద్ద పెద్ద వాషింగ్ మిషన్లను అందజేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కులవృత్తుల వారికి అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సైతం రూ 70 లక్షల నిధులతో బేబీ బదులుగా వాషింగ్ మెషీన్లను రజక సోదరులకు అందించమన్నారు. రజకులకు ఉచిత కరెంటు ద్వారా అండగా నిలిచామని తెలిపారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్లు కిషోర్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు నవకాంత్, రజక యువజన క్రాంతి సంఘం అధ్యక్షుడు నాగన్న ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

బీసీ కులాలకు ఆత్మగౌరవ భవనాలు : మంత్రి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో ఎప్పుడూ లేనివిధంగా బడుగు బలహీన వర్గాలకు చెందిన కులాలన్నింటికీ ఆత్మగౌరవ భవనాలు నిర్మించేందుకు కోట్లాది రూపాయల విలువైన స్థలాలు, నిధులను తమ ప్రభుత్వం అందజేసిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ, గాయత్రి ఫంక్షన్ హాల్ లో జరిగిన దేవాంగ కుల సంఘం ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దేవాంగ ఆత్మగౌరవ భవనం కోసం రాష్ట్ర రాజధానిలో రూ. 40 కోట్ల విలువైన స్థలం రూ. 75 లక్షలు నిధులను తమ ప్రభుత్వం కేటాయించిందన్నారు. జిల్లా కేంద్రంలో సైతం దేవాంగ భవనం నిర్మాణం కోసం స్థలం, నిధులను కేటాయిస్తామని తెలిపారు. ఒకప్పుడు బీసీలంతా ఒకే కులంగా ఉండేవారని, క్రమంగా వివిధ వృత్తులుగా విడిపోయారని, ఆ వృత్తులే నేడు కులాలుగా మారిపోయాయని మంత్రి పేర్కొన్నారు. ఇది అంశాన్ని సుమారు 350 ఏళ్ల క్రితం మహాత్మ జ్యోతిరావు పూలే తన పరిశోధన ద్వారా వెల్లడించారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో దేవాంగ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరభద్రరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రావు, జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి రవికుమార్ లింగం, కౌన్సిలర్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు

మిడ్జిల్ :జడ్చర్ల నియోజకవర్గం టీఆర్ఎస్వీ ఇంచార్జి మామిడి మాడ భాస్కర్ ఆధ్వర్యంలో ఆదివారం మిడ్జిల్ మైనార్టీలకు మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్‌గౌస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సంపత్ కుమార్ మైనార్టీ నాయకులు జహీర్, నిస్సార్, పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం: కేవీపీఎస్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో భారత రాజ్యాంగ ని రక్షించుకుందామని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మాణిక్యం రాజు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బైక్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులలో సామాజిక చైతన్యం అవగాహన కల్పించడానికి పూలే అంబేద్కర్ సందేశ్ యాత్రలు కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ బైక్ యాత్రలో టౌన్ అధ్యక్ష కార్యదర్శులు సత్యం, ఆదివిష్ణు, నాయకత్వంలో మహబూబ్ నగర్ అర్బన్ మండలం భూత్పూర్ మండలాల్లోని గ్రామాలలో జరుగుతున్నాయన్నారు. మనువాదాన్ని మట్టు పెట్టేందుకు రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు యువత నడుం బిగించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంలోని సూత్రాలను తొలగిస్తుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళిత గిరిజన మైనారిటీలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులపై మనువాదులు దాడులు చేస్తూ రాజ్యాంగ స్థానంలో మన ధర్మ శాస్త్రాన్ని తేవాలని కుట్రలు చేస్తున్నారన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్ ప్రశాంత్ మద్దతుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు వేణు, శ్రీను, జహంగీర్ సాయిబాబా, శేఖర్ ,కృష్ణ ,నందు, తదితరులు పాల్గొన్నారు.

ముంపు గ్రామాల ప్రజలకు మొదటి ప్రాధాన్యత

- ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి

నవతెలంగాణ- జడ్చర్ల

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం భాగంగా ముంపు గురవుతున్న ఉదండాపూర్ రిజర్వాయర్ గ్రామాల ప్రజలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మాచారం నుండి కిష్టారం గ్రామం వరకు కావేరమ్మపేట నుండి ఉదండాపూర్ రిజర్వాయర్ డ్యాం కట్ వరకు దాదాపు 10 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు వేసేందుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పథకాలలో ముందుగా ముంపు గ్రామ ప్రజలకు అందించి ఆదుకుంటామని రిజర్వాయర్ కోసం తమ గ్రామాలను వదులుకుంటున్న ప్రజలకు ఎంత చేసిన తక్కువేనన్నారు. ఉదండాపూర్ వల్లూరు ముంపు తండాల ప్రజలకు పునరావాసం కోసం చేపట్టిన పనులను త్వరలోనే పూర్తి చేసి ఆయా గ్రామాల ప్రజలకు అందజేస్తామని హామీ ఇచ్చారు. మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్తామని ఆయన సూచించారు.

- ఎన్నికల రథంపై ప్రసంగం : రానున్న ఎన్నికలలో భాగంగా నియోజవర్గంలో ప్రచారం చేసేందుకు ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార రతాన్ని ఆదివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించి అక్కడి నుంచే తన ప్రసంగాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతి రెడ్డి ముంపు గ్రామాల సర్పంచులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





కనబడని సూచిక బోర్డు

నవ తెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు, అమరచింత మార్గ మధ్యంలో కానాపురం స్టేజి వద్ద సూచిక బోర్డు గత శుక్రవారం రాత్రి ఈదురు గాలుల సందర్భంగా పడిపోయింది. దీంతో ఆత్మకూరుతూ వచ్చే మరికల్, గద్వాల నుంచి వచ్చే వాహనాల బస్సు డ్రైవర్లు ఇబ్బందికి గురవుతున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని బోర్డు పెట్టాలని, బస్సు డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు వాహనదారులు కోరుతున్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మున్సిపాలిటీలోని మైనార్టీ సోదరులకు రంజాన్‌తోఫా కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సోమవారం వస్తున్నట్లు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు క్యూఆర్ ఫంక్షన్ హాల్లో తోఫా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీలో ఉన్న మైనార్టీ సోదరులు, అలాగే ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరు కావాలని కోరారు.

అప్పులతో సర్పంచ్‌ల కష్టాలు

- అభివృద్ధి ఘనం. నిధుల శూన్యం
- చేసిన అప్పులు తీర్చలేక.. బాధలు భరించలేక.
- ఎనిమిది నెలల నుంచి చిల్లి గవ్వ రాకపోవడంతో.
- తాళిబొట్టు తాకట్టు పెట్టిన సర్పంచులు.
- ఒక్కొక్క సర్పంచ్ 50 లక్షల నుండి 70 లక్షల వరకు ప్రభుత్వం బాకీ.

బంగారు తెలంగాణలో అప్పుల బాధ భరించలేక పలు ఇబ్బందులకు గురి అవుతున్న సర్పంచులు తెలిపారు. రాష్ట్రంలో 12వేల 769 మంది మహబూబ్‌నగర్ జిల్లాలో 441 మంది సర్పంచులున్నారు.

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల 37 గ్రామపంచాయతీలు ఉన్నాయి రాజాపూర్ మండలంలో 24 గ్రామపంచాయతీలు ఉన్నాయి. కొన్ని గ్రామాలలో గిరిజన





తండాలలో అద్దె భవనాలల్లోనే కొనసాగుతున్నాయి 8 నెలల నుండి చిల్లి గవ్వ డ్రా కాకపోవడంతో చెత్త తీసే డాక్టర్లకు డీజిల్ పంచాయతీ కార్మికులకు డబ్బులు సమకూర్చలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని సర్పంచులు తెలిపారు. మార్చి వరకు గ్రామాలలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ మురికి కాలువలు మరుగుదొడ్లు హరితహారం క్రీడా ప్రాంగణాలు శ్మశానవాటికలు పూర్తి చేయాలని అధికారులు ఒత్తిడి చేయడంతో సర్పంచులు ఆగమేఘాల పైన పది రూపాయల వడ్డీకి తెచ్చి పనులు చేసినప్పటికీ భార్యల పైన ఉన్న తాళిబొట్టు తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి నెలకొన్నదని కొందరు సర్పంచులు తెలిపారు. చీటికిమాటికి కలెక్టర్లు డీఆర్డీఏ అధికారులు సీఈవోలు మీటింగ్‌లు పెట్టడమే తప్ప ఏ ఒక్క మీటింగ్లో మాకు తగిన సమాచారం ఇవ్వలేకపోవడమే కాకుండా పనులు చేయకపోతే బాగుండదని సర్పంచుల ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాలలో ఉత్తమ గ్రామపంచాయతీలు ఎంపిక కావటానికి అనేకమంది సర్పంచులు అప్పుల పాలైన సరే పంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక చేయడానికి అష్ట కష్టాలు పడ్డామన్నారు. కానీ ప్రశంస పత్రాలు ఇచ్చారు .తప్ప డబ్బుల గురించి నోరు విప్పని ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల రంగారెడ్డి జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయతీ ఎంపికైన సర్పంచులకు ఐటి శాఖ మంత్రి కే రామారావు సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో మా సర్పంచ్లను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.



కతేపల్లిలో"బలగం" చిత్ర ప్రదర్శన



నవతెలంగాణ- ఆత్మకూరు

మండల పరిధిలోని కతేపల్లిలో శనివారం రాత్రి బలగం చిత్రప్రదర్శనను నిర్వాహకులు, గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచితంగా చిత్ర ప్రదర్శన ప్రదర్శించారు. ఎల్ఈడీ తెరపై ప్రజలకు ఉచిత ప్రదర్శన చేశారు. ఇటీవల ఈ చిత్రం తెలంగాణ భాష, గ్రామాల్లో మనుషుల బంధుత్వాల గురించి తెలియజేసి ఎంతో పేరుగాంచిన చిత్రానికి ప్రజలు అధిక సంఖ్యలో చూడడానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్ తదితరులను ప్రదర్శింప చేయించిన వారికి అభినందనలు తెలియజేశారు.

రంజాన్ తోఫా పంపిణీ



నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మున్సిపాలిటీకి చెందిన కరాటే మాస్టర్ అబ్దుల్ నబీ రంజాన్ తోఫా కానుకలు పేద మైనార్టీ కుటుంబాలకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ తండ్రి ప్రారంభించిన ఈ పుణ్య కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా కులమతాలకు అతీతంగా దాదాపు150మందికి అందజేస్తున్నానని తెలిపారు. రంజాన్ పండుగ ప్రతి ఒక్కరూ ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గౌసియాబేగం, సమీనాబేగం, సుల్తాబీ, కరాటే శిష్యులు, ఎండీ జాఫర్, సాదిక్, జి హరీష్ యాదవ్, ఎండీ మైనుద్దీన్, ఎండీ ఖదీర్, జే సుమ, ఎండీ అజీమ్, ఎండీ షఫీ, అజ్మీర్ బాబా, ఎస్కే గౌస్ పాషా, మదిహా తదితరులు పాల్గొన్నారు.

రేపు మైనార్టీ కార్పొరేషన్ రుణాలకోసం ఇంటర్వ్యూలు

నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మైనార్టీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలకోసం దరఖాస్తులు చేసుకున్న మైనార్టీ సోదరులకు మంగళవారం ఉదయం 10:30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీపాద, ఎంపీవో రవీందర్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-2023 సంవత్సరానికి సంబంధించిన మైనార్టీ కార్పొరేషన్ రుణాలకై ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. దరఖాస్తు ఫారంతో పాటు ఒరిజినల్ సర్టిఫికేట్ లతో రావాలని కోరారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన



నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా పట్టణములోని సంతబజార్‌లో వివిధ ప్రైవేటు హాస్పిటల్‌లో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు దూరంగా ఉంచాలని సూచించారు. ఎక్కడైనా అగ్నిప్రమాదం జరిగిన వెంటనే 101కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వి శ్రీనివాసరెడ్డి, సందీప్ రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటనరసింహ, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు ప్రజానాట్యమండలి సమావేశం

నవతెలంగాణ- ధరూర్

ప్రజానాట్యమండలి గద్వాల జిల్లా సమావేశం ఉదయం 11 గంటలకు టీఎన్జీవో భవనంలో ఏర్పాటు చేసినట్లు జిల్లా నాయకులు ఉప్పల శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాకారులు, కలాభిమానులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశానికి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా, రాష్ట్ర నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు

ఆర్థిక సాయం అందజేత



నవ తెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని తుంకుంట గ్రామానికి చెందిన మల్లెపూల చంద్రమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందారు. బాధిత కుటుంబానికి ఆదివారం కొల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు సహకారంతో అందించినరూ. 5000 రూపాయలను, అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన చుక్కపల్లి బాలస్వామి ఇటీవల కారణాలతో మృతిచెందారు. బాధితకుటుంబానికి రూ. 5వేలు, ఇదే గ్రామానికి చెందిన జంగిడి శ్రీనివాసులు ఇటీవల కుడికాలికి ఆపరేషన్ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. అతడికి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు శివ గౌడ్, నిరంజన్, ఎల్లయ్య, బాబు రెడ్డి స్వామి, అప్రో జా, సురేష్ సురేష్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్ రావు

నవతెలంగాణ- పెబ్బేరు

మండలంలోని పాతపల్లిలోని శ్రీ చింతకుంట ఆంజనేయస్వామి పూజా కార్యక్రమానికి హాజరైన రంగినేని అభిలాషరావు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొల్లాపూర్ నియోజకవర్గ నాయకులు పాల్గొని శ్రీ చింతకుంట ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాతపల్లి కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కో-ఆర్డినేటర్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు అనిల్, రామాంజనేయులు, ఆదిత్య రాఘవేంద్ర, లక్ష్మీనారాయణ, కిషోర్, అంజి పాల్గొన్నారు.



అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల పట్టాలిస్తాం

- మంత్రి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి లో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు ఇస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో టియు డబ్ల్యూ జే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసి జర్నలిస్టుల సమస్యలను దృష్టికి తెచ్చారు. యూనియన్లకు అతీతంగా అర్హులైన అందరికీ స్థలాలను ఇవ్వాలని అధ్యక్షులు గుండ్రాతి మధు గౌడ్ మంత్రికి విన్నవించారు. పీర్లగుట్ట ఏరియాలో 98 మంది జర్నలిస్టులకు పట్టాలు ఇచ్చేందుకు స్థలాన్ని సిద్ధం చేసినట్లు తెలిసిందని, అందరికీ సరిపోవన్నారు. ఉషోదయ బీఈడీ కాలేజ్ ఎదురుగా ప్రభుత్వ స్థలం గుర్తించామని 40 ప్లాట్ లతో సిద్ధం చేసిన లే-అవుటును మంత్రికి చూపి వివరాలు తెలియజేశారు.బి బివెంటనే మంత్రి స్పందించారు. వనపర్తి తహసీల్దార్ రాజేందర్ గౌడ్ తో ఫోన్లో మాట్లాడారు. స్థలం ఉన్నట్లు నిర్ధారించుకున్నారు. ఆ స్థలంలో కూడా జర్నలిస్టులకు పట్టాలు ఇస్తామని ప్రకటించారు. ఏప్రిల్ 22 నుంచి 25 తేదీల మధ్య పట్టాలు ఇచ్చేందుకు కృషి చేస్తానని, అదే రోజు జర్నలిస్టు భవన్ కు కేటాయించిన స్థలంలో శంకుస్థాపన చేస్తామన్నారు. యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు ప్రభుత్వ సౌకర్యాలు ఉపయోగించుకోవాలన్నారు. సోమవారం ముఖ్యులు జిల్లా కలెక్టర్ ను కలిసి తాను హామీ ఇచ్చిన విషయం ప్రస్తావించి, చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయాలన్నారు.బి బిమంత్రి హామీలపై జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. మొక్క అందించి, శాలువాతో మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు నోముల రవీందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొలెమోని రమేష్, నమస్తే తెలంగాణ ఉమ్మడి జిల్లా బ్యూరో వెంకటేశ్వర్ రావు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరావు, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొండన్న, సీనియర్ పాత్రికేయులు ఉషన్న, పోలిశెట్టి బాలకృష్ణ, కృష్ణయ్య, స్టాపర్స్ రాజు, యాకుబ్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నవీన్, కార్యదర్శి శివ, పట్టణ అధ్యక్షులు లక్ష్మన్, కార్యదర్శి మన్యం, పికిలి రాము, దినేష్, వహీద్, మోహన్ తదితరులు ఉన్నారు.



ఇచ్చిన మాట నెరవేర్చిన ఎస్పీ అపూర్వరావు



నవ తెలంగాణ -కొత్తకోట

ముక్కుమొకంతెలియదు, గ్రామానికి విద్యార్థులకు ఎటువంటి సంబంధం లేదు, విద్యార్థులు కింద కూర్చుని చదువుకుంటుంటే చూసి చలించింది. ఏదైనా సాయం చేయలనుకున్నది. అనుకున్నట్టుగానే ఓ రోజు కొత్తకోట మండలం నాటేల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అదే గ్రామానికి చెందిన బషీర్ తన తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు పెన్నులు, నోటుపుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ఇదివరకు విధులు నిర్వహిస్తున్న వనపర్తి ఎస్పీ అపూర్వరావు ముఖ్యాతిథులుగా హాజరయ్యారు. ఆమె చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేస్తూ విద్యార్థులు నేలపై కూర్చొని చదువుతుండడం గుర్తించారు. వారికి కావాల్సిన బెంచీలు తన సొంత ఖర్చులతో అందిస్తానని ఎస్పీ అపూర్వరావు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 40బెంచీలు సొంత ఖర్చులతో తయారు చేయించి గ్రామానికి పంపించారు. నేలపై కూర్చొని విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు బెంచిలపై కూర్చొని చదువుకోవడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే గ్రామ సర్పంచ్ లావణ్య, నాయకులు ఎండి బషీర్, వెంకటయ్య, రాములు, శ్రీను, కృష్ణ నాయుడు, ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఉపాధ్యాయులు రాఘవేంద్ర, శ్రీధర్ గౌడ్, రామన్ గౌడ్, గీత, లక్ష్మణ్ లు ఎస్పీ అపూర్వరావు సేవలు, సమయస్ఫూర్తిని అభినందించారు.

బాధితకుటుంబానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాలలో వివిధ కారణాలతో మృతిచెందిన బాధిత కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం ఆర్థికసాయం అందించారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన బీసీకాలనీ ఆరోవార్డుకు చెందిన కుర్వ కూరగాయల నరసింహ అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న అదే వార్డుకు చెందిన మాజీ వార్డు సభ్యులు గడ్డమీద శ్రీనివాసులు వారి కుటుంబాన్ని సందర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపురం గ్రామం ఒకటో వార్డులో చాకలి బాలమ్మ ఆదివారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు దహన సంస్కారం నిమిత్తం రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు మహేందర్ రాజు అరుణ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బున్యాదిపురం బాధితులకు న్యాయం చేయండి

నవతెలంగాణ -పెబ్బేరు

బున్యాధిపురంలోని సర్వే నెంబర్ 117లో సమగ్ర సర్వేచేసి బాధితులకు న్యాయం చేయడంతో పాటు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిపై వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బున్యాధిపురం గ్రామ శివారులో సర్వే నెంబర్117లో కబ్జాకు గురైన భూమిని పరిశీలించి బాధితులతో వివరాలు తెలుసుకొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు.. బత్తుల చిన్నయ్య అనే రైతుకు నెంబర్ 117లో 5.24 ఎకరాల భూమికిగాను రోడ్డు, కాల్వకు పోను 5.14 ఎకరాల మిగులు భూమి ఉందని, అయితే దీనికి ఆనుకుని సర్వే నెంబర్ 111ఉందని, పక్కపక్కనే ఉండటంతో సర్వే నెంబర్ 111లో అనుమతులు తీసుకుని 117లో అక్రమ నిర్మాణాలు చేశారు. అక్టోబర్ 2020లో ఈ అక్రమ కట్టడాలపై ప్రశ్నించిన పాపానికి బాధిత కుటుంబ సభ్యులపై, సంఘటనా స్థలంలో లేని 9వ తరగతి



చదువుతున్న విద్యార్థులపై కూడా అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన ఘనత పెబ్బేరు పోలీసులకు దక్కిందన్నారు. ఈగ్రామనికి పక్కన పెబ్బేరు శివారు ఉందని, పెబ్బేరు శివారులోని సర్వే నెంబర్ 447 లో జడ్చర్ల మహేష్ శెట్టి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారికి భూమి ఉందని, గత కొంతకాలంగా ఇరువురికి (బత్తుల చిన్నయ్య, మహేష్ శెట్టి) సరిహద్దు పంచాయతీ ఉండటంతో జిల్లా సర్వేకు పెట్టుకున్నారని, సర్వే కాకముందే మహేష్ శెట్టి అక్రమగోడ నిర్మాణం చేశారన్నారు. జిల్లా సర్వేయర్ వచ్చి సర్వే చేసి హద్దులు చూపారని, అక్రమ గోడ తమ భూమిలోనే ఉందన్న కారణంతో,మేం చెప్పినా వినకుండా గోడ కట్టారన్న కోపంతో బున్యాదిపురం గ్రామస్తులందరూ కలిసి గోడను కూల్చివేయటానికి ప్రయత్నించటంతో వారిపై కేసులు పెట్టారన్నారు. మూడేళ్ల కిందట బాధితులు ఇచ్చిన ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుని ఉంటే ఇలా జరిగేది కాదని, సామాన్య ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై అధికారులు పట్టించుకోరన్న అభిప్రాయం గ్రామస్తులకు కలగడంతోనే ఇలా చేశారన్నారు. కొత్తకోట సర్కిల్ పరిధిలోనే ఇలా జరుగుతుందని, కొత్తకోట సీఐపై అనేక ఆరోపణలు వచ్చినా కూడా ఉన్నతాధికారులు మాత్రం అతడిపై చర్యలు తీసుకోకుండా కాపాడుతూ జిల్లా ప్రజలకు ఏమి సందేశం ఇస్తున్నారో ఒక్కసారి ఆలోచించాలని హితవు పలికారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి కొత్తకోట సీఐపై చర్యలు తీసుకుని, ఖాళీగా ఉన్న వనపర్తి సీఐ పోస్టుకు కొత్తవారిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులతోపాటు మండల కో-అప్షన్ సభ్యులు ఎండీ సత్తార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడిసె విష్ణు, బారాస గ్రామ కమిటీ అధ్యక్షుడు గోవింద్, బీసన్న, కూర్మన్న, పెద్ద రాములు, శ్రీనివాసులు, విజయ్ గౌడ్,మద్దిలేటి, నరేందర్, బీసీ పొలిటికల్ జెఏసీ నాయకులు అంజన్న యాదవ్, రమేష్ పాల్గొన్నారు.

మారని 'పంతులు' తీరు ?

- మూసివేత దశలో పాఠశాల

నవతెలంగాణ - తిమ్మాజీపేట

విద్యార్థులకు విద్యా బుద్ధులు చెప్పి వారిని భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాల్సిన ఉపాధ్యాయుడి తీరు మారలేదు విధులకు డుమ్మా కొడుతూ పాఠశాలను మూసివేసే స్థితికి తీసుకొచ్చాడు. విధులకు హజరు కాకపోయినా వచ్చినట్లు అటెండెన్స్ లో సంతకాలు చేస్తూ ఉపాధ్యాయ వృత్తికి మాయని మచ్చ తెస్తున్నారు. తీరు మార్చుకోవాలని చెప్పిన వినకుండా పబ్బం గడుపుతున్నాడు. ఇలాంటి పరిస్థి తులు మండలంలోని ఓ తండాలోని ప్రాథమిక పాఠశాలలో చోటు చేసుకుంది. పాఠశాలకు చెందిన ఓ ఉపాధ్యాయుడు అటు విద్యార్థులు, ఇటు అధికారులకు తలనొప్పిగా మారాడు. లీడర్‌గా చలామణి అవుతూ పాఠశాలకు వెళ్లకుండా పాఠశాలను మూసివేసే దశకు తీసుకొచ్చాడీ ఘనుడు. గతంలో తండావాసులు ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అయినా ఆయన తీరు మార్చుకోలేదు. తీరు మార్చుకోవాలని జిల్లా అధికారులు మండల విద్యాధికారి అనేక సార్లు చెప్పి నా ఫలితం లేకుండా పోయింది. పైగా వారినే ఎదిరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తు న్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలో అనేక అక్రమాలకు పాల్పడుతున్నట్లుగా ఆరోపణలున్నాయి. గత సంవత్సరం మే నెలలో జరిగిన ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో విధులు నిర్వహించకున్నా..విధులు నిర్వహించినట్లు 14 రోజుల అటెండెన్స్ సర్టిఫికెట్ సృష్టించుకొని సంపాధిత సెలవులు పొందినట్లు సమాచారం. ఇలాంటివి ఎన్నో ఉన్నాయని మండలంలో పలువురు చర్చించు కుం టున్నారు. తాజాగా తప్పుడు మెడికల్ బిల్లులు సృష్టించి పంపే ప్రయత్నం చేయగా తాను ఇలాంటి తప్పుడు బిల్లులపై సంతకాలు చేయనని మండల విద్యాధికారి తేల్చి చెప్పారు. దీంతో ఎందుకు సంతకాలు పెట్టవు..నీ అంతు చూస్తనంటూ వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. అందరికి తలనొప్పిగా మారిన ఈ ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకుని విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా చూడాలని తండావాసులు కోరుతున్నారు.

వికలాంగుడైన కళా నైపుణ్యంతో రాణింపు

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణములోని ప్రధాన రహదారిలోని వివిధ షసాలో తన కళా నైపుణ్యంతో పాటలు పాడుతూ యాచక వృత్తిని కొనసాగిస్తున్న గణేష్. తన సొంత గ్రామం చిన్నచింతకుంట, తండ్రి చిన్నతనంలో చనిపోయాడని అమ్మ వృద్ధురాలు ఇంట్లో ఉంటుందని ,తనకున్న ఈ కల నైపుణ్యంతో ఇలా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు గణేష్ తెలిపారు. రెండు మూడు రోజులకు ఒకసారి ఆత్మకూరు పట్టణానికి వచ్చి తన పాటలతో ప్రజలను పాటలతో ఆకర్షిస్తున్నాడు. కళ్ళు సరిగా కనబడవు, చెవులు సరిగా వినబడని అయినా వివిధ భక్తి ,సినిమా పాటలు తన గిలకతో పాటలు పాడుతూ ప్రజలను ఎంతగానో ఆకర్షిస్తున్నాడు ,అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న ఈ రోజుల్లో ఎలాంటి నైపుణ్యానికి నోచుకోని వారు చాలామంది ఉన్నారు ,అయినా ఆంధ్రుడు అయిన తన పాటల నైపుణ్యానికి ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

నవ తెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని పెద్ద మసీదు నందు ఆదివారం సాయంత్రం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ సమైక్యతకు కృషి చేసిందన్నారు. అందరు అన్నదమ్ముల వలె కొనసాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి శ్రీహరి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగరాజు గౌడ్ ,నియోజకవర్గ యువజన నాయకులు తులసిరాజు, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్లా, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

• ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



నవ తెలంగాణ -అచ్చంపేట

అమ్రాబాద్ మండలం మన్ననూరు గురుకుల బాలికల పాఠశాలలో మృతి చెందిన నిఖిత మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం అచ్చంపేటలో చలో అచ్చంపేట అనే పిలుపు కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు.. గురుకుల పాఠశాలలో మృతిచెందిన నిఖిత ఆత్మహత్య కాదు ముమ్మాటికీ హత్యా అని తాము అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నామని, హత్య కాదు ఆత్మహత్యనే అని వివరణ ఇవ్వవల్సిన బాధ్యత పోలీసులు, వైద్యులు, స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పై ఉందన్నారు. 24 గంటల్లో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఈ విషయంపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిఖిత మృతదేహాన్ని నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి మూడు గంటలకు పోస్ట్‌మార్టం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇక్కడ దోషులు తప్పించుకుంటే ఇలాంటి సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా పున రావృతమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిఖిత మార్చి 6న చనిపో యింది. ఆ రోజు నుంచి రెండు రోజుల వరకు డీఎస్పీ, ఆర్డీవోల ఫోన్ నెంబర్ల ను డేటా సేకరించాలని డిమాండ్ చేశారు. వారి ఫోన్‌లు చేయడం ద్వారా నిందితులను ఎవరెవరు కాపాడుతున్నారు అనే విషయం బహిర్గత మవుతుం దని మందకృష్ణ అన్నారు. ఏప్రిల్ 22 నుంచి మే 2 వరకు నియోజకవర్గంలో ప్రతి పల్లెలో పాదయాత్ర ద్వారా ప్రజలకు వివరిస్తామని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, అచ్చంపేట ఇన్చార్జి సతీష్‌మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి కాసిం మాదిగ, ధర్మరాజు, న్యాయవాది మస్తాన్, పుష్పలత ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు నరసయ్యయాదవ్, అంతటి మల్లేష్, సీపీఎం నాయకులు మల్లేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు సయ్యద్ తదితరులు ఉన్నారు.

ఐక్యత అధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు



నవ తెలంగాణ- వెల్దండ

ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కోట్ర గ్రామానికి చెందిన ముస్లిం సోదరులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకా రంతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వరప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముస్లింలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలను బోధించి దివ్యఖురాన్ భూమిపై వచ్చిన మాసమని, పవిత్ర రంజాన్ మాసంలో అల్లావు మెప్పు కోసం నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్ష పాటించి కురాన్ పారాయణం తరవిహ్ నమాజ్ క్రమం తప్పకుండా ఆచరించి పుణ్యఫలాలు పొందడం గొప్ప ధార్మిక సంకల్పమని కొనియాడారు. భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసాలు చేస్తారని, ప్రజలంతా సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని అల్లాను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ అబ్దుల్ రహీంసాబ్ ముస్లిం సోదరులు బషీరుద్దీన్, నజిరోద్దీన్, మైబెల్లి, రావుఫ్, సద్దాం, హరీఫ్, దస్తగిరి, షఫీ, సిరాజ్, మహమ్మద్ కైఫ్, గౌసోదిన్, వహీద్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్, యూటీఎఫ్ రాష్ట్ర అకాడమీక్ కమిటీ సభ్యుడిగా రాములు

నవతెలంగాణ- అచ్చంపేట:



టీఎస్, యూటీఎఫ్ రాష్ట్ర అకాడమిక్ కమిటీ సభ్యుడిగా అచ్చం పేటకు చెందిన ఉపాధ్యా యుడు ఎం రాములు ఎంపికయ్యారు. నల్లమల్ల ప్రాం తం అచ్చంపేట ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయుడు రాష్ట్ర కమిటీకి ఎంపిక కావడంపై సంఘం జిల్లా అధ్య క్షుడు ఆర్ కృష్ణ రాష్ట్ర కమిటీ సభ్యులు కోర్ర శంకర్, ఉపాధ్యా యులు లలితా బాయ్, ఆర్ లక్ష్మణ్, రామచందర్, బాబురావు పలువురు ఉపాధ్యాయులు ఆది వారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

• టీఎస్, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య

నవతెలంగాణ -కందనూలు

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి బదిలీలు చేపట్టాలని, కొత్త టీఆర్టీ ప్రకటించి నియామకాలు చేపట్టి మిగిలిన ఖాళీలను భర్తీ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో టీఎస్, యూ టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.కృష్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. గత ఏడేళ్లుగా పదోన్నతులు లేకపోవడంతో ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత అధికంగా ఉందని ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేదవర్గాల పిల్లలు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పదోన్నతులు చేపట్టాలని టీఎస్, యూటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నో పోరాటాల ఫలితంగా ప్రభుత్వం జనవరిలో షెడ్యూల్ ప్రకటించినా కొందరు ఉపాధ్యాయులు హైకోర్టును ఆశ్రయించగా ప్రక్రి య ఆగిపోయిందని అన్నారు. ఈ క్రమంలో బదిలీలపై హైకోర్టులో నడుస్తున్న కేసు జూన్ 13కు వాయిదా పడటం విచారకరమని కేసు వాయిదాను (ఈ నెలా ఖరులోగా) ముందుకు జరిపే విధంగా విద్యాశాఖ అధికారులు ప్రయత్నం చేయాలని తద్వారా వేసవి సెలవుల్లోనే బదిలీలు, పదోన్నతులు జరిగేందుకు చర్యలు తీసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ పక్షాన డిమాండ్ చేశారు. ఒకవేళ అది సాధ్యం కాని పక్షంలో తాత్కాలిక ప్రాతిపదికన పదోన్నతులు అయినా కల్పించాలని ఎనిమి దేళ్లుగా పదోన్నతులు లేక అర్హులైన ఉపాధ్యాయులు నష్టపోతున్నారని పాఠశాలల్లో ఖాళీలతో విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. పదోన్నతులు ఇస్తేనే నియామకాలకు ఖాళీలపై స్పష్టత వస్తుందని పేర్కొన్నారు. కనుక వేసవి సెలవుల్లో బది లీలు, పదోన్నతులు పూర్తి చేసి ప్రత్యక్ష నియామకాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని ఈ మేరకు వేగంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డా. ఎం. శ్రీధర్ శర్మ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, కో-శాధికారి జె.బాల్‌రాజు ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఆర్.లలితాబాయి, పి.రామేశ్వరయ్య, పి.మహేశ్‌బాబు, ఎం.శ్రీనివాస్, ఆర్.లక్ష్మణ్ సోషల్ మీడియా కన్వీనర్ ఎస్.నెహ్రూ ప్రసాద్ రాష్ట్ర సబ్‌కమిటీ సభ్యులు కె.లింగమయ్య, వి.మహేశ్ జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాములు వివిధ మండలాల నాయకులు ఆంజనేయులు, శివుడు, నాగభూషణం, మల్లికార్జున్, నజీర్, అహ్మద్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

నవతెలంగాణ-కందనూలు

ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జిల్లా అధ్యక్షుడు బీరం అమరేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నాయకులు పీఆర్‌సీ పెండింగ్ సమస్యలపై సమావేశం నిర్వ హించారు. అనంతరం గాంధీ పార్క్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా డా. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి వినతిపత్రం సమర్పించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ.. సీపీఎస్ ఉద్యోగులకు భద్రత కల్పించలేని కొత్త పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలనీ రాష్ట్ర ప్ర భుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీటీయూ రాజేష్, పీఆర్‌టీయూ నరహరి రెడ్డి, రవీందర్, డీటీఎఫ్ లక్ష్మన్ నాయక్, బ్యాంగి కృష్ణప్రసాద్, లక్ష్మీ నర్సింహారావు, వేముల సైదులు, కార్తీక్, మోహన్ సాగర్, శ్రవణ్, మమత, సాయి రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీ సర్కార్ బిత్తరపోయేలా ధాన్యం రాసులు

• 40 కోట్ల మంది బీమా సొమ్ము అదానికి తాకట్టు పెట్టిన బీజేపీ • రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

• బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే తమ బలగం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఎంపీ పోతుగంటి రాములు

నవతెలంగాణ-తెలకపల్లి



ఢిల్లీ సర్కార్ బిత్తర పోయేలా తెలంగాణ రైతులు పండించిన ధాన్యం రాశులతో బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని చిన్న ముద్దనూరులో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అధ్యక్షతన నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు వివిధ రకాల సంక్షేమ పథకాలను అందించిందన్నారు. రైతుల సంక్షేమం కోసం సాగు నీటి ప్రాజెక్టులను పూర్తిచేసి హరిత సంక్షేమాన్ని రైతుల అభివృద్ధికి రైతు బీమా, రైతుబంధు, ఆసరా పెన్షన్లు అందించిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని అన్నారు. ఇది చూసి ఓర్చుకొని కేంద్ర బీజేపీ ప్రభుత్వం మత తత్వాలను రెచ్చగొడుతూ విమ ర్శలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. 40 కోట్ల మంది ఎల్ఐసీ పాలసీ దారుల సొమ్మును అదాని కార్పొరేట్ కంపెనీకి అప్పజెప్పి ప్రజల నోట్లో మట్టి కొట్టిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం సీఎం కేసీఆర్‌ను విమర్శించే స్థాయి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ.. కార్యకర్తలే తమ బలగమని అన్నారు. ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని అన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధికోసం వివిధ రకాల సంక్షేమ ఫలాలను అందించాలని ఎంజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు, రక్తదాన శిబిరం నిరుద్యోగ యువకులకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ గోరటి వెంకన్న మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ ఆష్టంలో సంపద పెంచి పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని అన్నారు. కోనసీమను తలదన్నేలా నాగర్‌కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో పచ్చని పంటలతో, పంటలు సాగు తాగునీరుతో కలకల లాడు తుందని అన్నారు. ఎమ్మెల్యే మర్రి వ్యవసాయ పారిశ్రామిక సేవరంగాలలో నాగర్ కర్నూల్ జిల్లాను అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ పోతుగంటి రాములు మట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధకుడు సీఎం కేసీఆర్ అని అందరూ టీఆర్ఎస్ విజయానికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేమర్రి జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్సీగోరటి వెంకన్న, పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బైకానీ శ్రీనివాస్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదుల నరేందర్‌రెడ్డి, ఎంపీపీ కొమ్ముమధు, ఎంజెఆర్ ట్రస్ట్ అధినేత మర్రి జమున, మార్కెట్ కమిటీ చైర్మన్ కిరణ్, జిల్లా రైతు సమితి అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, జి మాధవరెడ్డి, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన ముగ్గురు పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రెండు లక్షల చొప్పున చెక్కులను వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే మర్రి అందజేశారు.

అందరికీ అల్లా దీవెనలు ఉండాలి

• ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ -కొల్లాపూర్



రంజాన్ పండుగను సోదరభావంతో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సవాల మధ్య కుటుంబ సమేతంగా జరుపుకోవాలని, అందరికీ అల్లా దీవెనలు ఉండాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్లో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముస్లిం సోదర, సోదరీ మణులకు ముందస్తు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నికుల, మత సామరస్యానికి ప్రతీక బీఆర్ఎస్ ప్రభుత్వం.. తెలంగాణలోని అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం హిందువులకు బతుకమ్మ పండుగకు చీరల పంపిణీ, క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్లకు, ముస్లింలకు రంజాన్ పండుగను పురస్కరించుకుని పేద ప్రజానీకానికి రంజాన్ కానుక అందించడం జరుగుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ అన్నివర్గాల సంక్షేమం కోరుకునే గొప్ప మనసున్న వ్యక్తి అని గత ప్రభుత్వాలు మైనార్టీలు ఓటును వేసుకునే యంత్రాలుగా ఉపయోగించుకునేవారు మైనార్టీ అభివృద్ధికోసం ఎలాంటి కృషి చేయలేదు, నేడు తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ మైనార్టీ సోదరులకు అన్నివిధాలుగా అండగా ఉంటూ మైనార్టీల అభివృద్ధి కోసం వారి పిల్లలు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ప్రత్యేకంగా మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, మైనారిటీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కోడుపర్తి పల్లె దవాఖాన వైద్య సిబ్బంది పనితీరు భేష్



నవతెలంగాణ - తిమ్మాజీపేట

కోడూపర్తి పల్లె దవఖాన సిబ్బంది ప్రజలకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలపై దేశ ప్రధాని నరేంద్ర మోడీ ట్విట్టర్ ద్వారా స్పందించి, సిబ్బం దికి అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యసేవలు, సంరక్షణ అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన పల్లెదవాఖానలు గ్రామీ ణ ప్రాంతంలోని ప్రజల నీరు, పారిశుధ్యం, విద్య, పోషణ, ఆరోగ్యం వంటి తదితర మౌళిక వసతులపై గ్రామస్థాయిలో ప్రజలకు పల్లెదవాఖాన సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. మండల పరిధిలోని కోడూపర్తిపల్లె దవాఖాన సిబ్బంది కల్పిస్తున్న అవగాహనపై దేశ ప్రధాని నరేంద్ర మోడీ ట్విట్టర్ ద్వారా స్పందించి, సిబ్బందికి అభినందనలు తెలిపారు. కొడుపర్తి పల్లె దవాఖాన వైద్యులు ఏఎన్ఎంలు ఆశావర్కర్లు గ్రామంలోని ప్రజలకు మహిళలు, చిన్నా రుల ఆరోగ్య సంరక్షణకోసం ప్రజా ఆరోగ్యసేవలను విస్తృతంగా ప్రచారం చేయడం, ముఖ్యంగా జాతీయ ఆరోగ్యమిషన్ ద్వారా టీవీ, క్షయ, పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య సమస్యలు, యోగా వంటి కార్యక్రమాలను ప్రజలకు అవగా హన కల్పిస్తూ తదనంతరం ఆయా కార్యక్రమాలను పల్లె దవఖాన వైద్యులు ఫోటోలు, తదితర వివరాలను ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. సిబ్బంది కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాల వివరాలను ట్విట్టర్లో ఫోటోలను వీక్షించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ వైద్యసిబ్బంది పనితీరుపై ట్విట్టర్ ద్వారా అభినందనలు తెలిపారు. ప్రజల ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించడం. పల్లెదవాఖాన సేవల ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజల ఆరోగ్య సమస్యలపై లక్ష్యాలను సాధించడానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా కృషి చేస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్‌లాల్ తెలిపారు. జిల్లాలోని కోడుపర్తి పల్లె దవాఖాన సిబ్బంది పనితీరుపై దేశ ప్రధాని నరేంద్ర మోడీ ట్విట్టర్ ద్వారా స్పం దించి, అభినందనలు తెలపడంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత స్ఫూర్తి దాయకంగా వైద్యసేవలు అందించడానికి భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ద్వారా వైద్య సిబ్బందికి అభినందనల మద్దతు లభించినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ సుధాకర్‌లాల్ ఈ సందర్భంగా తెలిపారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

నవతెలంగాణ- కందనూలు

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి టీం ఛాంపియన్‌షిప్ సాధించారని జిల్లా అథ్లెటిక్స్ అసోసి యేషన్ సెక్రెటరీ డాక్టర్ సోలపోగుల స్వాములు తెలిపారు. ఈ నెల 15, 16 తేదీలలోని హనుమకొండ జిల్లా జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిం చిన అండర్ 20జూనియర్ ఫెడరేషన్ ఛాంపియన్ షిప్‌లోజిల్లాకు చెందిన సీహెచ్ శైలజ వందమీటర్ల పరుగు పందెంలో స్వర్ణపథకం, ఎం. శృతి 100, 200 మీటర్ల పరుగు పందెంలో రజత పతకాలు, పదివేల మీ టర్ల పరుగు పందెంలో గుర్రం మా నస స్వర్ణ పత కం, దాసరి సత్య లాంగ్ జంప్‌లో స్వర్ణ పతకం, నరాల బుచ్చమ్మ షాట్ పుట్‌లో కాంస్య పతకం, కే.శివ మూడు వేల మీటర్ల పరుగు పందెంలో కాంస్యప త కం, మద్దెల సౌమ్య శ్రీహమ్మర్ త్రో కాంస్య పథకం సాధించినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సొలపోగుల స్వాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించిన క్రీడాకారులు జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి తమ హవాను చాటాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు సంయుక్త కార్యదర్శి పరుష రాముడు, ఉపాధ్యక్షుడు బిక్షపతి యాదవ్, అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్యరెడ్డి, లక్ష్మి, బిక్షపతియాదవ్, క్రీడాకారుల తల్లిదండ్రులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారిణిలను అభినందించారు.



ఇంటింటికీ సీపీఐ పాదయాత్ర



నవతెలంగాణ- తాడూర్

ఇంటింటికీ సీపీఐ పాదయాత్ర ఈ నెల 17న ఉదయం పదిగంటల కు ముఖ్యఅతిథిగా సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ కె నారా య ణ తెలకపల్లి మండలంలో ఇంటింటికీ సీపీఐ పాదయాత్ర ప్రారంభిం చనున్నట్లు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వెంకటయ్య తెలిపారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తా వద్ద ఆదివారం సీపీఐ మం డల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అలుపెరుగని పోరాటాలకు ప్రజలను సిద్ధం చేయుటకు ఇంటింటికీ సీపీఐ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఆ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ కుత్బుద్దీన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, సీపీఐ మండల కౌన్సిల్ సభ్యులు పెద్ద కురుమయ్య, బోడ పెద్ద ఎల్లయ్య, శేఖర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



పెద్దకొత్తపల్లి : మండలం పరిధిలోని వెన్నచర్ల గ్రామానికి చెందిన బండారు శివమ్మ(కురువ) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబాని పరామర్శించి రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతోపాటు సింగిల్ విండో డైరెక్టర్ బాలస్వామి, ఎంపీటీసీ రవికుమార్, ఉపసర్పంచ్ బీరం భాస్కర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ- అచ్చంపేట రూరల్

విద్యుదాఘాతంతో యువరైతు మృతి చెందిన ఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. వివరాలోకి వెళితే మండలంలోని దర్గాతాండ గ్రామానికి చెందిన రైతు మూడావత్ హర్య (28) విద్యుదా ఘా తంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కొన ఊపిరితో ఉం డగా మెరుగైన వైద్యం కోసం అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసు కెళ్తున్నా సమయంలో మార్గమధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య సుకుణ, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు. రైతు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి. భార్య ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సైగోవర్ధన్ తెలిపారు. అ నంతరం పోస్టుమార్టం చేసి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

రాజ్యాంగ పరిరక్షణ కోసం కేవీపీఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

వెల్దండ/ వంగూరు: కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణకోసం ఆదివారం నిర్వహించిన బైక్ ర్యాలీ వెల్దండ మండల కేంద్రానికి చేరుకుంది. ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా పరిగణించాలని కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత ఐదు రోజులతోపాటు జిల్లా వ్యాప్త బైక్ యాత్ర చేపట్టినట్లువారు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పెంట్లవెల్లి మండలం జెట్ పుల్‌లో ప్రారంభమైన బైక్ ర్యాలీ పెంట్లవెల్లి, కొల్లాపూర్, కోడేరు, పెద్దకొత్తపల్లి, లింగాల , ఉప్పునుంతల, బలుమూరు, అచ్చంపేట, వంగూరు, చారగొండ మీదుగా వెల్దండ మండలం మండలానికి చేరింది. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా నాయకులు పాండు మాట్లాడుతూ.. కేవీపీఎస్ బృందం బైకులతో ర్యాలి నిర్వహిస్తూ రాజ్యాంగ వర్ధిల్లాలి, రాజ్యాంగాన్ని రక్షించుకుంటాం అనే నినాదాలతో అంబేద్కర్ విగ్రహం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ యాత్రలో దళితుల స్థితిగతులను ప్రత్యక్షంగా అధ్యయనం చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ కాలం నాటి ఇండ్లలో నివసిస్తూ దళితులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతికి ఇంటికి దళిత బంధు, మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పూజాల పరుశురాములు, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు హన్మంతు, వ్యవసా కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, జగన్, అశోక్, పాండు, వెంకటయ్య, కురుమయ్య జి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రపద్మశాలి సంఘం ఎన్నికల సభ్యత్వ నమోదు

అచ్చంపేట రూరల్: జిల్లాలో పద్మశాలీల సభ్యత్వం అధిక సంఖ్యలో జరిపించాలని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ శ్రీనివాస్ కోరారు. ఆదివారం అచ్చంపేట పద్మశాలి కమ్యూనిటీహాల్‌లో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి పులిజాల యాదగిరి, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు కోట కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికల సభ్యత్వనమోదును ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరలో పూర్తిచేసి రాష్ట్ర ఎన్నికలకు సిద్ధం కావాలని తెలిపారు. జిల్లా అడ్‌హాక్ కమిటీ సభ్యులుగా 5మందిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వేముల బాలరాజు, కార్యదర్శి గంజి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు బ్యైరి శ్రీనివాస్‌రాజ్, రావిరాల నర్సయ్య, భువనగిరి ఉదయ్, కర్నాటి తిరుపతయ్య పులిజాల శ్రీనివాసులు, వనం పర్వతాలు, దాసపత్రి శకుంతల తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయమే వారసత్వం కావాలి: సీపీఐ(ఎం)



నవ తెలంగాణ -కందనూలు

అభ్యుదయమే వారసత్వంగా రావాలని అప్పుడే సమాజంలో మార్పు వస్తుందని, అసమానతలు లేని రాజ్యం వస్తుందని సీపీఎం రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సొసైటీ మీటింగ్ హాలులో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కామ్రేడ్ కందికొండ రామస్వామి స్మారక జాతీయ పురస్కారం - 2022 అవార్డు ను సన్మాన పత్రాన్ని, పదివేల నగదును ఈ. రాఘవేంద్రకు మున్సిపల్ చైర్మన్ కల్పన, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి రామస్వామి సతీమణి చంద్రమ్మలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పి.వహీద్ ఖాన్ అధ్యక్షత వహించారు. ఈ సభలో కిల్లే గోపాల్ మాట్లాడుతూ.. వా రసత్వం రాజకీయాలకు, సంపదకు, ఆస్తులకు కాకుండా ఆశయాలకోసం రావాలని ఆ నేపథ్యంలో కామ్రేడ్ రామస్వామి కమ్యూనిస్టు ఆశయాలను వారసత్వంగా వారి కొడుకు కందికొండ మోహన్, కూతురు కందికొండ గీత కొనసాగిస్తున్నారని అన్నారు. నేడున్న పరిస్థితులలో కవులు, కళాకారులు ప్రజల పక్షాన, మానవత్వం మహనీయులు ఆశయా లవైపు నిలబడి తమ రచనలు కవిత్వాలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాళోజీ రాష్ట్ర పురస్కార గ్రహీత కోట్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. ఈ.రాఘవేంద్ర రచించిన కవిత్వం తాటి, ఈత గీత కార్మికుల జీవన తాత్వికతను తెలియజేస్తుందని నేటి సమా జంలో గౌండ్లు ఎదుర్కొంటున్న పరిస్థితులను కవిత్వంగా రాశాడని నాయిన ఎదుర్కొన్న కల్లుగీతలో ఎదురైన అనుభవాలను దుఃఖాన్ని, గీతవృత్తి చెమటధారల్ని "కల్లంచుల బువ్వ" కవిత్వంలో పలికించాడని కవి రాఘవేంద్రను అభిందించారు. రాష్ట్ర డెంటల్ కౌన్సిల్ చైర్మన్ కూచుకుళ్ల రాజేష్ మాట్లాడుతూ.. కందికొండ రామస్వామి లాంటి మహనీయులూ ఈ ప్రాంతంలో పనిచేయడం వారి ఆశయాలను వారి కుటుంబం కొనసాగించడం అభినందనీయం మన్నారు. పురస్కార గ్రహీత ఈ.రాఘవేంద్ర మాట్లా డుతూ.. 2022వ సంవత్సరానికి గాను వచ్చిన కవిత్వ సంపుటాలలో నా దీర్ఘకవితను ఎంపిక చేసి, కష్టజీవుల పక్షాన పోరాడిన కామ్రేడ్ కందికొండ రామస్వామి పేరు మీద పురస్కారం పొందడాన్ని అదృష్టంగా భావిస్తున్నాని, నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదికకు, న్యాయనిర్ణేతల కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దు ల్లా ఖాన్, సి. భాస్కర్‌రావు, వర్దం పర్వతాలు, ఐద్వా నాయకురాలు కందికొండ గీత, జెట్టి ధర్మరాజు, కందికొండ మోహన్, కందికొండ రమేశ్, కందికొండ సురేశ్, హెచ్.రమేశ్‌బాబు, శ్రీధర్, డి.రాములు, పెబ్బేటి మల్లికార్జున్, వనపట్ల సుబ్బయ్య, ముచ్చర్ల దినకర్, బాలీశ్వర్ , వెంకట్ పవార్,ఎదిరేపల్లి కాశన్న, ఎండీ ఖాజా, కురుమూర్తి, ఎజ్జు మల్లయ్య, తిరుపతయ్య, దేవదానం, రఘురాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత



ధన్వాద : తన సెల్‌ఫోన్ పోయిందని పట్టణానికి చెందిన వ్యక్తి ధన్వాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి సెల్‌ఫోన్‌ను ట్రేస్ చేసి స్వాధీనం చేసుకొని ఆదివారం బాధితునికి ఏ ఎస్ఐ వెంకటేశ్వర్లు అందజేశారు. దీంతో సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4 సోమవారం 17 ఏప్రిల్ 2023

వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి : రైతు సంఘం జిల్లా కార్యదర్శి



వనపర్తి : వరి కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డును ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ వనపర్తి వ్యవసాయ మార్కెట్ కు రైతులు వడ్లు తీసుకువచ్చి దాదాపు నాలుగు,ఐదు రోజులవుతున్న ఇప్పటివరకు వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. అధికారులు జిల్లా వ్యాప్తంగా తక్షణమే వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల దగ్గర నుంచి వరి కొనుగోలు చేయాలన్నారు. తాలుతరుగు పేరుతో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని అదే విధంగా రైతులకు గతంలో మన గౌరవ వ్యవసాయ శాఖామంత్రి రైతులకు ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయిస్తామని చెప్పారని దాన్ని అమలు చేయాలని కోరారు. తక్షణమే రైతులకు ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కోడేరు బాలస్వామి బాలయ్య నరసింహ వెంకటయ్య బాలరాజు శ్రీనివాసులు అలివేలమ్మ మంగమ్మ నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

విలువైన వస్తువులను

బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోండి : ఎస్పీ



నారాయణపేట టౌన్ : జిల్లా ప్రజలు తమ విలువైన వస్తువులను నగదును బ్యాంక్ లాకర్లలో భద్రపరు చుకోవాలని నారాయణపేట ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు సూచించారు. వేసవి సెలవులలో ఎక్కడికైనా ప్రజలు టూర్లకు లేక ఊర్లకు వెళ్లవలసి వస్తే.. దొంగతనాల నివారణ కోసం సెల వులలో బయటకు వెళుతున్నప్పుడు సె క్యూరిటీ అలారం , మోషన్ సెన్సార్ ను ప్రజలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని పేర్కొన్నారు. ఇంటికీ సెంట్రల్ లాక్ సిస్టం గల తాళం అమర్చు కోవడం మంచిదని ఎస్పీ అన్నారు. ఎక్కువ రోజులు ఊరికి వెళ్ళవలసి వస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి వెళ్లాలని సూచించారు. ద్విచక్ర వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోవాలని తెలిపారు. పరిచయాలు లేని వారిని ఇంట్లో పనులకు పెట్టుకోవదని అన్నారు. నమ్మకమైన వాచ్మెన్ అని మాత్రమే వాచ్మెన్ గా పెట్టుకోవాలన్నారు. ప్రజలు ఈ విషయాలను జాగ్రత్తగా పాటించి పోలీసు వారికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలి : పోరాట కమిటీ



ధన్వాద : చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని బండారి లక్ష్మయ్య, యూ.రామచంద్రయ్యలు డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో వారు మాట్లాడుతూ ధన్వాడలో ఈ నెల 18న నిర్వహిస్తున్న ధర్నాకు మండలంలోని రైతులు, మహిళలు, యువతీ యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. చిత్తనూరులో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీతో గాలి, నీరు భూములు కలుషితమై ప్రజల ప్రాణాలకు, జంతు జీవజాలానికి ముప్పు ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కోయిల్ సాగర్ ప్రాజెక్టు డిజైన్ జరిగి 15 సంవత్సరాలు పూర్తవుతున్న ఇంతవరకు తవ్విన కాలువలలో నీరు పారించలేదని, మొన్నటికి మొన్న ఏర్పాటైన ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీ కి మాత్రం వెంటనే నీళ్లు ఇవ్వడం చూస్తుంటే పాలకులు రైతు వ్యతిరేకులని, పెట్టుబడిదారుల అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మక్తల్ , నారాయణపేట , దేవరకద్ర ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీకి చెందినప్పటికీ కోయిల్‌సాగర్ కిందున్న ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడంలో విఫలమయ్యారని అన్నారు. ఇథనాల్ కెమికల్ కంపెనీకి మద్దతిస్తూ రైతులకు, ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుండటం దారుణమన్నారు. కేంద్ర,రాష్ట్ర పాలకుల వైఖరిని నిరసిస్తూ రైతులు, మండల ప్రజలు ఉద్యమించి చిత్తనూర్ ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీని రద్దు చేసే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోరాట కమిటీ ప్రతినిధులు మల్లేష్, సతీష్, నరేందర్ ,మొగిలి, మహ్మద్ అలీసాబ్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ..

ఆలూరు మాజీ ఎమ్మెల్యే మృతి





ఇటిక్యాల : రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే జింకలపల్లి కోదండ పూర్ సమీపంలో జాతీయ రహదారిపై టైరు పగిలి జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా ఆలూరు మాజీ ఎమ్మెల్యే నీరజా రెడ్డి మృతి చెందారు. హైదరాబాద్ నుంచి పనులు ముగించుకొని తిరిగి ఆంధ్ర ప్రదేశ్ లోని తమ సొంత గ్రామానికి తిరిగి వెళుతుండగా ఆమె ప్రయాణిస్తున్న వాహనం ఫార్చునర్ కారులో మాజీ ఎమ్మెల్యే తో పాటు డ్రైవర్ ప్రయాణిస్తుండగా టైరు పగిలి అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ఘటనలో నీరజా రెడ్డికి బలమైన తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ బాల్జికి కూడా గాయాలైనట్లు స్థానికుల సమాచారం. సంఘటన స్థలంలో ఉన్న కొంతమంది సంఘటన జరగగానే అక్కడ ఉన్న కొంతమంది 108 కు, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన అక్కడికి చేరుకొని గాయపడ్డ వారిని కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి పుటాహుటీన తరలించారు.ఆసుపత్రికి తీసుకువెళ్లే లోపే ఆమె మరణించినట్లుగా వైద్యులు ధృవీకరించారు.2009లో జరిగిన ఎన్నికలలో ఆలూరు ఎమ్మెల్యేగా ప్రస్తుతం ఆమె ఆ నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జిగా కొనసా గుతున్నారు. ఈ మేరకు ఇటిక్యాల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ రైతుకు న్యాయం చేయాలి : కేశవులు

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో మహిళా రైతుకు మణెమ్మకు రక్షణ కల్పించాలని, ఆమె భూమి సాగుచేసుకునే విధంగా పోలీస్ అధికారులు సహకరించాలని మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మూలె కేశవులు అన్నారు. ఆదివారం మండలంలోని ఏర్పాటు చేసిన సమావేశంలోని ఆయన మాట్లాడుతూ.. మండల శివారులో 657 సర్వే నంబర్లో కుర్వ బింగి నడిపి నాగన్న పట్టా రైతు ద్వారా పెంట్లవెల్లి మండల కేంద్రానికి చెందిన బీ మణెమ్మ మహిళ రైతు 2007 సంవత్సరంలో ఒక ఎకరా 20గుంటల భూమికొనుగోలు చేసి రెవెన్యూ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ఆనాటి నుంచి రైతు మణెమ్మనే నేటి వరకు వ్యవసాయం చేస్తూనే ఉన్నారన్నారు. 14 సంవత్సరాల తర్వాత గత 2022 సంవత్సరం జూన్ మొదటి వారంలో భూమి అమ్మిన బింగి నాగన్న వారసులు కృష్ణయ్య కుటుంబ సభ్యులు దౌర్జన్యంగా అర్ధరాత్రి ట్రాక్టర్లతో వ్యవసా యం చేసి విత్తనాలు వేశారని, ఈ విషయం తెలుసుకున్న కొనుగోలు చేసిన పట్టాదారు రైతు మణెమ్మ పొలంపైకి వెళ్లి నిలదీయగా, ఈ పొలం తమదేని భయభ్రాంతుల గురి చేస్తున్నరాని మన్నెమ్మ దిక్కు తోచని స్థితిలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ పొలంలో మేముండగా వ్యవసాయం చేయలేరని భయభ్రాంతులకు గురి చేస్తున్న బింగి కృష్ణయ్య వారి కుటుంబ సభ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని రైతు మన్నెమ్మ కొనుగోలు చేసిన భూమి రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ క్షుణ్ణంగా పరిశీలించి పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ప్రకారంగా రైతు మణెమ్మకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురుమయ్య నాయుడు, వాల్మీకి సంఘం నాయకులు నరసింహ, బక్కన్న, గణేష్, ఖాదర్, ఎల్లయ్య, ఎన్ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ కష్టాలు..!



- అప్రకటిత విద్యుత్ కోతలు
- ఎండిపోతున్న పంటలు
- ఆందోళనలో రైతులు



మల్దకల్ : గద్వాలజిల్లా కేటిదొడ్డి మండలంలో కరెంట్ కష్టాలు ప్రారంభమయ్యాయి. విద్యుత్ అధికారులు విద్యుత్ కోతలు విధిస్తుండటంతో పంటలు చేతికొచ్చే సమయంలో నీరందక ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయానికి ఉచిత విద్యుత్ 24గంటల పాటు సరఫరా చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఇందుకు విరుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. త్రీఫేజ్ విద్యుత్ సరఫరాలో నిరంతరం అంతరాయం ఏర్పడుతుంది. దీంతో వ్యవసాయానికి సింగిల్ ఫేజ్ ద్వారానే విద్యుత్ సరఫరా చేస్తుండటంతో మోటార్లు సక్రమంగా నడవక, రైతులు వేసిన పంటలు వేసవి కాలం సందర్భంగా ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కరెంటు సరఫరా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గట్టు మండలం ఆపకొండపల్లి విద్యుత్ లైన్ 24 గంటలు నడుస్తున్న, చింతలకుంట గ్రామానికి చెందిన పలువురి పంట పొలాలు సోంపూరం లైన్ కు కనెక్షన్ ఇచ్చారు. దీంతో అక్కడ విద్యుత్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో అర్థం కాని పరిస్థితి దాపురించింది. యాసంగిలో పంటలు సాగు చేసిన రైతులు పంట చేతికొస్తుందోలేదోనని వాపోతున్నారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా విద్యుత్ సరఫరా చేస్తుండడంతో రైతుల అవస్థలు వర్ణణాతీతం.. చింతలకుంట– సోంపురం లైన్ లో కొన్నిచోట్ల రాత్రి వేళల్లో మరికొన్ని చోట్ల ఉదయం వేళల్లో వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా చేస్తున్నారని, మరికొన్ని చోట్ల రాత్రి పూట మాత్రమే త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేస్తుండటంతో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. నిరంతరం విద్యుత్ అందించకుండా కోతలు విధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాలకు చెందిన రైతులకు మాత్రమే ఇబ్బంది కలుగుతున్నప్పటికీ రాబోయే రోజుల్లో ఎండలు ముదిరితే రైతులకు పూర్తిస్థాయిలో నష్టం వాటిల్లే అవకాశాలు లేకపోలేదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే పంటల సాగు కోసం పెట్టిన పెట్టుబడులు సైతం తేలని పరిస్థితి నెలకొంటుందని రైతులు పేర్కొంటున్నారు. విద్యుత్ సరఫరాలో సమయపాలన పాటించకపోవడంతో వరి, వేరు శనగపప్పు, ఆరుతడి పంటల సాగుచేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. చింతలకుంట, సోంపురం, తదితర ప్రాంతాల్లో వ్యవసాయానికి రోజుకు 8గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా జరుగుతోంది. అది కూడా ఉదయం వేళల్లో సమయపాలన లేకుండా విద్యుత్‌సరఫరా చేస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళ సింగిల్, డబుల్ ఫేజ్‌ల్లో మాత్రమే విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో బోరు మోటార్లు నడవక ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపులోడ్‌లో హెచ్చుతగ్గులు ఉండడంతో ట్రాన్స్‌ఫార్మర్లు పలుమార్లు ట్రిప్ అయి మోటార్లు కాలిపోతున్నాయి. విద్యుత్ వినియోగం పెరగడం కోతలకు కార ణమని అధి కారులు పేర్కొం టున్నారు.

24 గంటలు వట్టిమాటే..

కేటీ దొడ్డి దొడ్డి (చింతలకుంట) : వ్యవసాయానికి 24 గంటలు కరెంటు అందిస్తామన్నది ఒట్టి మాటే.. రాత్రి సమయంలో మాత్రమే విద్యుత్ సరఫరా అవుతోంది.వేళాపాళా లేదు. ఇచ్చే కరెంటు వరుసగా ఎగటి వేళలో ఇస్తే బాగుంటుంది. ముమ్మందు వేసవి తీవ్రమైతే పంటల పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదు.

– కె.భీమేష్, రైతు, చింతలకుంట.

విద్యుత్ శాఖ వారి వివరణ..

త్రీఫేస్ పవర్ సప్లై 18 గంటలు నిరంతరాయంగా ఇస్తున్నాం..చింతలకుంట సబ్‌స్టేషన్‌కు సంబంధించి సోం పురం ఫీడర్ బ్రేక్ డౌన్ ఉన్నందువల్ల సప్లై కొంచెం ఆలస్యమైంది.ఇది కాకుండా ఒకటి,రెండు చిన్నచిన్న సమస్యలు మినహా మిగతా టైంలో త్రీ ఫేస్ పవర్ సప్లై రైతులకోసం 18 గంటల పాటు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్ కొను గోళ్లలో పగలు ఒక రేటు రాత్రి మరో రేటు ఉంటుందని, దీన్ని బ్యాలెన్స్ చేసేందుకు కొంత పగలు, కొంత రాత్రి విద్యుత్ సరఫరాలో కోతలు విధిస్తున్నట్లు తెలుస్తోంది. రైతులు మాత్రం పగటి వేళల్లో వ్యవసా యానికి విద్యుత్ సరఫరా చేయాలని కోరుతున్నారు.

రైతు శ్రేయస్సుకు నిరంతర కృషి : జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే



గట్టు : రైతు శ్రేయస్సు కోసం సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యేబండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బల్గెర గ్రామంలో సర్పంచ్ హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో దిగంబర స్వామి బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగా ఎడ్ల బండ లాగుడు పోటీలను జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే ఎద్దుల పూజలు చేసి పోటీలను ప్రారంభించారు. వృషభ రాజుల యజమానులకు ఎమ్మెల్యే జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్యలు శాలువా తో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే కి జెడ్పీటీసీ, మండల సర్పంచ్లు అధ్యక్షుడు శాలువా కప్పి జ్ఞాపకతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గత ప్రభుత్వాలు గట్టు మండలంలో గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదు నియోజకవర్గంలోని చిట్టచివరిగా ఉన్న ఈ గ్రామంలో సరైన సదుపాయాలు లేక ప్రజలు ఎంతో ఇబ్బందులను ఎదుర్కొని ఇతర ప్రాంతాలకు వెళ్లేవారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతతెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కొరకు అనేకమైన పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలకు లబ్ధి పొందే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల లబ్ధి పొందే విధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. కులవృత్తులకు పూర్వ వైభవం వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగాఅహర్నిశలు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇంటింటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రైతుబంధు, 24 గంటల కరెంట్, రైతు బీమా, నీళు ,ఆసరా పింఛన్, వంటి పథకాల అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల కోసం రైతు సంబురాలను గతంలో లాగానే బండలాగుడు పోటీలను ఈ సం వత్సరం కూడా అంగరంగ వైభ వంగా నిర్వ హించడం జరుగుతున్నదని పేర్కొ న్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కేదక్కిందన్నారు. ప్రజలు బీజేపీ పార్టీ నాయకులకు భవిష్యత్‌లో తగిన గుణపాఠం చె ప్పాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రం థాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ విజయ్ జెడ్పీటీసీలు బాసు శ్యామల, పద్మా వెంకటేశ్వర రెడ్డి, రాజశేఖర్, కౌన్సిలర్ మురళి, ఎంపీటీసీ రూపవతి, గట్టు, కేటీదొడ్డి, మల్దకల్ మండలాలు అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, ఉరు కుంద, వెంకటన్న, రైతుబంధు సమితి అధ్యక్షుడు హను మంతు, కోఆప్షన్ మెంబర్, వివిధ గ్రామాల సర్పం చులు ఎంపీటీసీ, మాజీ చైర్మన్ భాస్కర్, బీ ఆర్ఎస్ నాయకులు, రమేష్ నాయుడు, కో టేష్, గ ద్వాల తిమ్మప్ప, రామాంజనేయులు, డి.ఆర్ శ్రీధర్, బజారి, అంగడి బసవరాజ్, నవీన్ రెడ్డి, రా ము, శ్రీ నాథ్, అలీ,సురేష్, యుగంధర్ గౌడ్, తి మ్మప్ప, వీ ంష్, జిల్లా సమన్వయకర్త రామకృష్ణ నాయుడు పాల్గొన్నారు.

అంబేద్కర్ జాతరను జయప్రదం చేయండి



నారాయణపేట టౌన్ : సోమవారం నిర్వహించే అంబేద్కర్ జాతరను విజయవంతం చేయాలని అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షులు మహేష్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జాతర కమిటీ కొత్తగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి బహుజనులు అధిక సంఖ్యలో వచ్చి అంబేద్కర్ జాతరను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జాతర జిల్లా గౌరవ అధ్యక్షులు గవినోల శ్రీనివాస్ మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారం కోసం ప్రజలను చైతన్యం చేసి తీసుకురావాలని అన్నారు. మనమందరం ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కే ఎస్ పీ ఎస్ నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాల్లో బహుజనులు ఐక్యతతో ముందుకు నడవాలని దళితుల మీద దాడులు ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాధవ్ అనిత గ్యాంగ్ హనుమంతు రమేష్ మాజీ కౌన్సిలర్ పాల్గొన్నారు.

ఊట్కూర్ : నారాయణపేట జిల్లాకేంద్రంలో ఈ నెల 17న (సోమవారం) నిర్వహిస్తున్న అంబేద్కర్ జాతరను మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీఎస్ జేపీఏస్ జిల్లా కన్వీనర్ ఎస్ హాజమ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 34 ప్రజాసంఘాల అధ్వ ర్యంలో జాతర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తలు ప్రజా యుద్ధనౌక గద్దర్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఖాసీంలు హాజరు కానున్నట్లు తెలిపారు. జాతరలో ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ ప్రజలూ అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

గ్రంథాలయానికి రిఫ్రిజిరేటర్ వితరణ

ధరూర్ : వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అభ్యర్థుల దాహార్తిని తీర్చేందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబురామన్ గౌడ కూలింగ్ రిఫ్రిజిరేటర్‌ను తెప్పించారు.తన సొంత ఖర్చులతో 80 లీటర్ల ఫ్రిడ్జ్‌ను గ్రంథాలయానికి గ్రంథాలయ చైర్మన్ అందజేశారు.గ్రంథాలయ పాఠకుల కోరిక మేరకు.. వేసవికాలం దృష్టి ఉంచుకొని గ్రంథాలయంలో ప్రిపరేషన్ అవుతున్న అభ్య ర్థుల కోసం ఒక చక్కని కూలింగ్ వాటర్ ఫ్రిడ్జిని ఏర్పాటు చేసిన గ్రంథాలయం చైర్మన్‌కి, జిల్లాకార్యదర్శి వై. శ్యాంసుందర్‌కి గ్రంథాలయాధికారి రామాం జనేయులు, గ్రంథాలయ సిబ్బంది కి జిల్లా కేంద్ర గ్రంథాలయ గద్వాల పాఠకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, గట్టుఎంపీపీ విజయకుమార్, ,కెటీదొడ్డి జెడ్పీటీసీ రాజశేఖర్ ,బీఆర్ఎస్ నాయకులు, గాండ్ల శ్రీధర్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్ర..



కందనూలు : దేశంలోనీ మెజారిటీ ప్రజలకు అక్షరాన్ని, ఆస్తిని, ఆయుధాన్ని హక్కుగా ఇచ్చిన మహనీయులు మహాత్మా జ్యోతిబాపూలే, అంబేద్కర్‌ల జయంతుల సందర్భంగా నాగర్ కర్నూల్ పురవీధుల గుండా శోభయాత్రను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశ ప్రజలంతా కొనియడాదగినా మహనీయులు పూలే, అంబేద్కర్‌లని అన్నారు. పూలే, అంబేద్కర్‌లను ఒక వర్గానికో, ఒక కులానికో పరిమితం చేయడం తగదని హెచ్చరించారు. మహనీయుల ఆశయాలను రాజ్యాధికారం వైపు మళ్లించడమే బహుజన యువత లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. బహుజ నులకు 125అడుగుల విగ్రహాలు, స్మృతి వనాలు, పార్కులు అవసరమే కానీ - రాజ్యాధికారం అత్యవసరం అని అన్నారు. రానున్న ఎన్నికల్లో బహుజనులు రాజ్యాధికారం సాదించుకో కపోతే, బహుజనులు జీవితాలు అదోగతి పాలు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లికుమార్, జిల్లా కార్యదర్శి బోనాసి రాంచందర్, అసెంబ్లీ అధ్యక్షుడు పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి మహేష్‌యాదవ్, ఉపాధ్యక్షుడు పరుశరామ్, కో–శాధికారి ఆనంద్, మండలాల అధ్యక్షులు కళ్యాణ్, శివశంకర్, లక్ష్మణ్, రాం చందర్ నాయకులు మోహన్‌రెడ్డి, నాగేష్, శివ కృష్ణ, బాలరాజు, బాల నాగు లు, రాజేష్, మహేష్, శేషు, రాము, వెంకటేష్, శేఖర్, నాగార్జున, అనీల్, చంద్రబాబు, రాజు, రాముడు, మధు, పర్వాతలు, మొగులాల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు పేరుప్రతిష్టలు తీసుకురావాలి : మున్సిపల్ చైర్మన్



ధరూర్ : జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలుతీసుకురావాలని మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్ అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన జోగులాంబ గద్వాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్ హాజరై మాట్లాడారు. జిల్లా తరపున ఆడుతున్న కబడ్డీ క్రీడాకారులు ప్రతిరోజు ఉదయం గ్రౌండ్లో క్రమ శిక్షణతో వారి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించుకొని పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

జిల్లా కబడ్డీ అసోసియేషన్ తీర్మానాలు..

జిల్లాలో జరిగే కబడ్డీ టోర్నమెంట్ లో వేరే రాష్ట్రాలకు చెందిన వారు అంపైరింగ్ చేయుటకు వీలులేదు. కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించే ప్రతి గ్రామం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అనుమతి తప్పక తీసుకోవాలి. జూనియర్, సీనియర్ లెవెల్ లో జరిగే సెలక్షన్ లలో క్రీడానైపుణ్యం ప్రదర్శించిన వారు మాత్రమే జిల్లా జట్టు కు ఎంపికవుతారు. ఎటువంటి సిఫార్సులకు కబడ్డీ అసోసియేషన్‌లో తావుండదు. సమ్మర్ క్యాంప్ నిర్వహించుటకు కమిటీ వేసి తీర్మానించాలి. అసోసియేషన్ మెంబెర్స్ అందరు ఐక్యతతో కలిసి మెలిసి మెలగాలని ప్రెసిడెంట్ సూచించారు. ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణతో మెలగాలి. క్రమశిక్షణ ఉల్లంగించినచో, జిల్లా సెలక్షన్ కమిటీలో వారి పేరు పరిగణలోకి తీసుకోబడదు. మే నెల లో రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించుకుందామని అసోసియేషన్ సభ్యులకు చైర్మన్ కేశవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దౌలు, ఇండోర్ స్టేడియం ఇంచార్జ్ జితేందర్ సార్,శ్రీను జిల్లా కబడ్డీ అసోసి యేషన్ సెక్రెటరీ అబ్రహం ట్రెజరర్ కబడ్డీ నరసింహ వెంకటేష్, నగేష్ పాషా , టీ. రవి , చందు , సారయి జగదీష్ ,పీఈటీ కృష్ణ ,వెంకటన్న పెద్దపాడు రాములన్న రజినీకాంత్ శేఖర్ రఘు తిరుపతి బుజ్జి బాబు గంట పరశ మహేష్ , సీనియర్ క్రీడాకారులు , పార్టీ యువ నాయకులు భగీరథ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

దళితుల అస్తిత్వం ప్రమాదంలో పడింది

- అద్దంకి దయాకర్



అచ్చంపేట : తెలంగాణ రాష్ట్రంలో దళితుల అస్తిత్వం ప్రమాదంలో పడిందని రాష్ట్రంలో ఎక్కడైనా దళిత, గిరిజనులకు అన్యాయం జరిగితే ప్రశ్నించకుండా .. దళిత ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు బానిసలుగా చేశారని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ,మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ అన్నారు. ఆదివారం అచ్చంపేటలో మృతి చెందిన నికిత కుటుంబానికి న్యాయం చేయాలని నిర్వహించిన మహా ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి ధరణి సాఫ్ట్వేర్ ద్వారా అసైన్మెంట్ భూములు కబ్జా చేస్తున్నాడని దాని ఆసరాగా చేసుకున్న వివిధ నియోజక వర్గాలలో ఎమ్మెల్యేలు కూడా చిన్న దొరలుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మున్ననూరు గురుకుల పాఠశాలలో చంపబడ్డ నికిత కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితులకు అన్యాయం జరిగితే న్యాయం జరగడం లేదని, అగ్రవర్ణాలకు అన్యాయం జరుగుతే వెంటనే న్యాయం జరుగుతుందని అన్నారు. నికిత విషయంలో నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు సిగ్గు లేదా అని ప్రశ్నించారు. ఆస్తులు, అధికారం ఎల్లప్పుడూ శాశ్వతం కాదని ,కులం ,సామాజిక బాధ్యత ఎల్లప్పుడూ ఉండాలని గుర్తు చేశారు. దళిత బంధు పేరుతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని, ఏ ఒక్క లబ్ధిదారునికి పూర్తిస్థాయిలో 10 లక్షలు అందడం లేదని అధికార పార్టీ నాయకులు కమిషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల్లో ఉన్న మేధావులు కేసీఆర్ కాళ్ల దగర పడి ఉండడం వారి కులాలకు అన్యాయం చేసినట్లు అన్నారు. మాల, మాదిగలు వేరుకాదని ఐక్యంగాపోరాటం చేసిహక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.